# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 04 సెప్టెంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 69

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఏసీబీ వలలో సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి

## రాజీనామాకు నిరాకరించిన సురేఖ

బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్

గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ

సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..

చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మే-రకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది.

# కొండా సురేఖ బర్తరఫ్

మంత్రివర్గం నుంచి ఉద్వాసన



హైదరాబాద్, సెప్టెంబర్ 3 : రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంత్రిమండలి నుంచి బర్తరఫ్‌కు గురయ్యారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి సైతం ఉద్వాసనకు గురయ్యారు. తక్షణమే వీరిద్దరిని ఆయా పదవుల నుంచి తొలగించాలని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్టు గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. కొండా సురేఖకు ఉద్వాసన పలకాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్‌కు సీఎం రేవంత్ సిఫారసు చేశారని తెలిపింది. అయితే దీనిపై లోక్‌భవన్ గురువారం రాత్రి 8 గంటల వరకు ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో ఉత్కంఠ కొనసాగింది. కానీ సీఎం..మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి రాత్రి 8 గంటల ప్రాంతంలో లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో 20 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఆ వెంటనే లోక్‌భవన్ నుంచి బులెటిన్ జారీ అయింది. సీఎం రేవంత్ సలహా మేరకు కొండా సురేఖను మంత్రిమండలి నుంచి తొలగిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నట్టు బులెటిన్ వెల్లడించింది. కాగా

మిగతా 2 లో

## నన్ను తొలగించడం కుట్రే..

రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు

బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు

కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా.. పార్టీ మారను

రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు

బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా

నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

బర్తరఫ్‌పై మీడియా సమావేశంలో కొండా సురేఖ

03



## కేబినేట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత

సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్

ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా గద్వాల విజయ లక్ష్మి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద

కుడా చైర్ పర్సన్ గా గుండు సుధారాణికి చాన్స్

బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : సిట్టింగ్ ఎమ్మెల్యే టి.మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు. కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారదను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్

మిగతా 2 లో



## భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు

భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య చర్చలు

భారత్, బెల్జియం మధ్య పలు కీలక ఒప్పందాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు

మిగతా 2 లో

## స్నేహంతో మాత్రమే నన్ను గెలవగలరు

బెదిరింపులతో భయపెట్టలేరు

నాపై ఒత్తిడి లేదు.. సీఎంగా బాధ్యతతో పనిచేస్తున్నా

పాతబస్తీ అభివృద్ధికి ఎన్ని నిధులైనా కేటాయిస్తా

స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 3 : బెదిరింపులతో తననెవరూ భయపెట్టలేరని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నందున.. ఆ కుర్చీకి ఉన్న పరిమితులను అర్థం చేసుకుని.. బాధ్యతగా పనిచేస్తున్నానని తెలిపారు. తనపై ఎవరి ఒత్తిడి లేదని, తననెవరూ ఒత్తిడి చేయలేరన్నారు. స్నేహంతో మాత్రమే తనను గెలవగలరని, దోస్తీకి గులామునని గుర్తుచేశారు. చంచల్‌గూడ నుంచి ఐఎస్ సదన్ కూడలి అవతలి వరకు 3.3 కి.మీ పొడవునా నాలుగు లైన్ల వెడల్పుతో, రూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చంచల్‌గూడ వద్ద ప్రారంభించారు. అనంతరం చంచల్‌గూడ డిగ్రీ కళాశాల మైదానంలో సభలో సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ...

మిగతా 2 లో

## పరకాల నుంచి సిఎం పోటీ చేయాలి

రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నా

నా తల్లికి అన్యాయం జరిగింది

బర్తరఫ్ నన్ను తీవ్రంగా బాధించింది

మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు

అ సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఫైర్



తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు.

03

## జన్మతః పౌరసత్వ ఆంక్షల ఆదేశాలు నిలిపివేత

సుప్రీంకోర్టులోనూ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

పౌరసత్వ కొత్త విధానానికి కోర్టు బ్రేకులు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : జన్మతః పౌరసత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరోసారి న్యాయస్థానంలో చుక్కెదురైంది. అమెరికాలో జన్మించే విదేశీ వలసదారుల పిల్లలకు సహజంగా లభించే పౌరసత్వంపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల అమలును యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు నిలిపివేసింది. 'బర్త్ టూరిజం'ను అడ్డుకోవడంతో పాటు, అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలపై ఉన్నవారి పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించకుండా పరిమితులు తీసుకురావాలని ట్రంప్ ఇటీవల కొత్త ఉత్తర్వులపై

-మిగతా 2 లో..



## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

అక్రమ దత్తతకు వీలులేదు : హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్‌ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు

-2వ పేజీలో

## 'సాగర్' నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలి

లేదంటే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తా

మిర్యాలగూడ రైతు మహాధర్నాలో కేటీఆర్



నల్గొండ, సెప్టెంబర్ 3 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీరు తరలివెళుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టించుకోవడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబరు 13 లోపు సాగర్ ఎడమకాల్వ పరిధిలో ఉన్న ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలకు

-2వ పేజీలో



## స్నేహంతో మాత్రమే నన్ను గెలవగలరు

(మొదటిపేజీ తరువాయి)

"ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు పులిలా ఉండేవారు.. దిల్లీ నుంచి వచ్చి బ్రిడ్జి ప్రారంభోత్సవంలో సంతోషంగా పాల్గొన్నారు. అనంతరం వేదికపై ముభావంగా కనిపిస్తున్నారు. వీహెచ్ అన్నా.. సీఎంను మీరేమైనా అన్నారా" అని వ్యాఖ్యానించగా... దీనికి బదులుగా సీఎం పైవ్యాఖ్యలు చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ, "అసదుద్దీన్, అక్బరుద్దీన్‌లకు దేశంపై భక్తి లేదని కొందరు వ్యాఖ్యానిస్తుంటారు. దేశభక్తిలో వారు మోదీ, అమిత్‌షాలకు తక్కువేం కాదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సైన్యానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ కుట్రల గురించి విదేశాల్లోనూ చాటిచెప్పారు" అని రేవంత్‌రెడ్డి ఒవైసీ సోదరులకు కితాబిచ్చారు. "హైదరాబాద్ అంటనే పాతబస్తీ. ఇదే అసలైన నగరం. చుడీబజార్, పత్తర్‌గట్టీ, మోజంజాహి మార్కెట్, కబూతర్‌ఖానా, ఏక్‌మినార్, చార్మినార్ ప్రాంతాల్లోని మార్కెట్ ప్రపంచంలో ఎక్కడా లేదు. 400 ఏళ్ల కిందట నిజాం నవాబులు అలాంటి నగరాన్ని అభివృద్ధి చేశారు. నేను మలక్‌పేట అల్లుడిని. మూసారాంబాగ్ శాలివాహననగర్ అమ్మాయినే పెళ్లి చేసుకున్నా. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక... ఎంపీ అసదుద్దీన్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నన్ను కలిశారు. చేయాల్సిన పనుల జాబితా ఇచ్చారు. ఎమ్మెల్యే బలాల కాలేజీ అభివృద్ధికి రూ.20 కోట్లు అడిగారు. నేను రూ.25 కోట్లు ప్రకటిస్తున్నా. ఎంపీ అసద్ నేను సీఎం అయ్యాక పాతబస్తీకి మెట్రో కావాలన్నారు. వెంటనే ఆమోదం తెలిపాను. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పాతబస్తీ మీదుగా నాగోల్‌ను, విమానాశ్రయాన్ని కలిపే మెట్రో కారిడార్ పనులనూ ప్రారంభిస్తాం. దుర్గంచెరువు తీగల వంతెనకు దీటుగా మీరాలం చెరువుపై 3 కిలోమీటర్ల పొడవైన కేబుల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నాం. యాఖుత్‌పుర, చార్మినార్ నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల కోసం భూములు కేటాయిస్తాం. మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించే మూసీ పరీవాహకాన్ని అభివృద్ధి చేస్తా. మా ప్రభుత్వానికి హిందూ, ముస్లిం అనే వ్యత్యాసం లేదు. అందరూ కలిస్తేనే దేశం.. అత్తారిల్లయిన మలక్‌పేటకు వచ్చి బిర్యానీ తినకుండా వెళ్తున్నా... రాబోయే ఎన్నికల్లోపు ఇతర పనులను పూర్తిచేసి, వాటి ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు బిర్యానీ తిని వెళ్తా" అంటూ సీఎం రేవంత్ ప్రసంగాన్ని ముగించారు.

## మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య

- 1,252 మంది ఆకస్మిక వరదల్లో మృతి
- ఇంకా దొరకని 4,800 మంది ఆచూకీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3 :** నేపాల్ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య ఏకంగా 1,252కి చేరింది. విపత్తు జరిగి వారం రోజులు దాటినా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల నుంచి మరిన్ని మృతదేహాలను అధికారులు వెలికితీశారు. నేపాల్ పోలీసులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం చిత్వాన్ జిల్లాలో 355, నవల్‌పరాసి తూర్పులో 218, నవల్‌పరాసి పశ్చిమంలో 208, నువాకోట్ జిల్లాలో 177 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రసువా జిల్లాలో 127, గోర్ఖాలో 69, ధాడింగ్‌లో 60, తహనులో 38 మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు నేపాల్ సైన్యం నేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు గురువారం తొమ్మిదో రోజు కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. దాదాపు 4,800 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యల్లో 11,993 మందిని రక్షించినట్లు తెలిపారు. వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గుర్తుపట్టలేనతంగా ఉన్న మృతదేహాలను ఐచీూ పరీక్షలకు పంపుతున్నారు. నిర్ధరించిన వాటిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. 1,113 మృతదేహాల పోస్టుమార్టం, న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేశామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని 911 మృతదేహాల వెబ్‌సైట్‌లో ఉంచారు. గల్లంతైన తమవారు ఇక తిరిగిరారని భావించిన కుటుంబ సభ్యులు పశుపతి ఆర్యఘాట్ వద్ద ప్రతీకాత్మక దహన సంస్కారాలు నిర్వహించారు. వరదల్లో కొట్టుకుపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. మరోవైపు నువాకోట్‌లోని బిదూర్‌లో వరద వల్ల రోడ్లు కొట్టుకుపోగా నేపాల్ ఆర్మీ త్రిశూలీ నదిపై తాత్కాలికంగా జిప్‌లైన్ ఏర్పాటు చేసింది. జిప్‌లైన్ ద్వారా ప్రజల్ని నదికి ఒకవైపు నుంచి మరోవైపు తరలిస్తోంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో 21,314 మంది భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, భోటేకోశీ, త్రిశూలీ నదులపై ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టుల భూగర్భ సొరంగాల్లో భారీగా బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగాల మార్గాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వివిధ హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 947 మంది కార్మికులు గల్లంతయ్యారు. ప్రాణాలతో ఉన్నవారిని రక్షించేందుకు అన్నివనరులు వాడుతున్నామని నేపాల్ హోంమంత్రి సుడాన్ గురుంగ్ తెలిపారు. దీనికితోడు సింధుపాల్‌చోక్‌లో 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం సహా రసువా, నువాకోట్, ధాడింగ్ తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు సవాల్‌గా మారింది.నేపాల్‌లో జరుగుతున్న సహాయక, పునరావాస చర్యలకు మద్దతుగా భారత్, చైనా సహా పలు దేశాలు పెద్ద ఎత్తున ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రిని పంపిస్తున్నాయి. తాజాగా అమెరికా రెండో విడత మానవతా సామగ్రిని పంపించింది. ఈ మేరకు గురువారం రెండు అమెరికా సైనిక కార్గో విమానాలను పంపినట్లు భారత్?లో అమెరికా రాయబారి సెర్గియో గోర్? సోషల్ మీడియాలో వెల్లడించారు. నేపాల్ నేతృత్వంలోని గాలింపు, సహాయక, పునరుద్ధరణ చర్యలకు మద్దతుగా 5,000 ప్రత్యేక విపత్తు బాధితుల పునరుద్ధరణ సామాగ్రి, 500 ప్రథమ చికిత్స కిట్లు, స్ట్రెచర్లు, ఫ్రంట్-ఎండ్ లోడర్లను పంపించామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం ఇప్పటికే ప్రకటించిన 3.6 మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని అందించామని గోర్ చెప్పారు. కాగా, భారత్ బుధవారమే మరో 5 టన్నుల ఔషధాలను నేపాల్‌కు పంపింది. దీంతో పాటు ప్రత్యేక పరికరాలను, 11 మంది నిపుణులను తీసుకొని ఐదో విమానం నేపాల్‌కు వెళ్లింది. ఇప్పటి దాకా 166 మంది భారతీయులను సహాయక సిబ్బంది రక్షించారు.

# కొండా సురేఖ బర్తరఫ్

(మొదటిపేజీ తరువాయి)

పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి



ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్ఠానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూదిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో-కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ-సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

## కేబినేట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

## జన్మతః పౌరసత్వ ఆంక్షల ఆదేశాలు నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

సంతకం చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై ఇటీవల ట్రంప్‌నకు సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో జన్మించిన పిల్లలకు వారి తల్లిదండ్రుల వలస స్థితితో సంబంధం లేకుండా పౌరసత్వ హక్కు కల్పించే రాజ్యాంగ నిబంధనలను ట్రంప్ పరిమితం చేయాలని ప్రయత్నించారు. అయితే ఆంక్షలపై న్యాయపరమైన వివాదం కొనసాగుతుండగా, ఆయన తీసుకొచ్చిన తాజా ఉత్తర్వులపైనా కోర్టు జోక్యం చేసుకుంది. దీంతో విదేశీ వలసదారుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని నిరాకరించాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు మరోసారి అడ్డంకి ఏర్పడింది. వాషింగ్టన్ డిసి ఫెడరల్ కోర్టులో జరిగిన ఈ విచారణలో జడ్జి డెబోరా బోర్డ్‌మన్ కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన విధానం గత వేసవిలో అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించేలా ఈ తాజా ఉత్తర్వులు ఉన్నాయని, ఇవి రాజ్యాంగబద్ధంగా నిలబడే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ తీర్పులో కోర్టు ఒక వెసులుబాటు కూడా కల్పించింది. భవిష్యత్తులో విధానాల అమలుపై ఫెడరల్ ఏజెన్సీలు తమ అంతర్గత మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవడానికి మాత్రం అభ్యంతరం చెప్పలేదు. ఈ నిలుపుదల ఉత్తర్వులు ఈ కేసులో పిటిషనర్లుగా పోరాడుతున్న అర్హులైన వర్గానికి మాత్రమే వర్తిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఈ ఉత్తర్వులను నిలిపివేయకపోతే, సుప్రీంకోర్టు గతంలో పౌరులుగా గుర్తించిన చిన్నారులు సైతం జన్మహక్కు పౌరసత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఈ జడ్జిని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నియమించడం గమనార్హం. అమెరికాలో జన్మించే ప్రతి ఒక్కరికీ పౌరసత్వం కల్పించే 14వ సవరణ నిబంధనలను పరిమితం చేయాలన్నది డొనాల్డ్ ట్రంప్ ఆలోచన. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అంశాల్లో అజెండాలో ప్రధానాంశంగా పెట్టుకున్నారు. తల్లిదండ్రుల వలసదారుల హోదాతో సంబంధం లేకుండా అమెరికా గడ్డపై పుట్టిన ప్రతీ శిశువుకు పౌరసత్వం లభించే ఈ చట్టానికి పరిమితులు విధించాలని ట్రంప్ మొదటి నుంచీ ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక వసలదారులపై కఠినంగా వ్యవహరిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నవారు లేదా తాత్కాలిక వీసాలపై వచ్చి సంతానం కన్నట్లయితే, ఆ పిల్లలకు పౌరసత్వం ఇవ్వబోమని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారించిన యూఎస్ సుప్రీంకోర్టు ఈ ఏడాది వేసవిలో వాటిని కొట్టివేసింది. ఆ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను తోసిపుచ్చినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ఆగస్టులో మరో రూపంలో అదే కార్యనిర్వాహక ఉత్తర్వులను జారీ చేశారు. తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, ఒకవేళ ఆ తల్లిదండ్రులలో ఎవరైనా 'శత్రు దేశ వలసదారులు' , 'విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు' లేదా చట్టవిరుద్ధమైన 'బర్త్ టూరిజం' కింద అమెరికాకు వచ్చినవారైతే, ఆ పిల్లలకు జన్మహక్కు పౌరసత్వాన్ని నిరాకరించాలని నిబంధనల్లో చేర్చారు. తొలి ఉత్తర్వులతో పోలిస్తే పరిధిని తగ్గించినప్పటికీ, ఇది కూడా పరోక్షంగా 14వ సవరణను ఉల్లంఘించేలా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని ఆదేశించింది.2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు. ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్?తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నలకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా సమాధానమిస్తూ అనాథలను గుర్తించి సాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో సీడబ్ల్యూసీ కమిటీలను 2 నెలల్లో పూర్తిచేస్తామని కోర్టుకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 291 బాలల సంక్షేమ గృహాలుండగా, అందులో ప్రైవేటు ఆధ్వర్యంలో 231, ప్రభుత్వ ఆధ్వర్యంలో 60 నడుస్తున్నాయన్నారు. నేరాలకు పాల్పడిన, శిక్ష పడిన బాలల కోసం ప్రత్యేకంగా 35 సంరక్షణ కేంద్రాలున్నాయని శృతి ఓజా కోర్టుకు తెలిపారు. ఆరేళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 ఉన్నాయని శృతిఓజా వివరించారు. అనాథలుగా, ఎవరైనా అప్పగించడం ద్వారా దొరికిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి, ప్రత్యేక దత్తత కేంద్రాల్లో ఉంచుతామన్నారు. నిబంధనల ప్రకారం సామాజిక దర్యాప్తు జరిపించి దత్తతకు అర్హులైనవారి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని ఆమె న్యాయస్థానానికి వివరించారు. పిల్లల సంక్షేమాన్ని శిశు సంక్షేమ శాఖ చూసుకుంటుందని, కేసుల్లో దర్యాప్తును మాత్రమే తాము చేపడతామంటూ హైకోర్టుకు శిఖాగోయల్ తెలిపారు. తమ శాఖలో ఎస్సీ, ఎస్టీ పిల్లల సంక్షేమాన్ని చూస్తామని విజయేందిర బోయి వివరించారు.

## భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి-భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు. ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చియాసియా అయినా ఘర్షణలు త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్చు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల



ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.



## 'సాగర్' నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సాగర్ నీటి షెడ్యూల్ ప్రకటించి సమృద్ధిగా తడులు అందించాలని, లేదంటే కోదాడ నుంచి హాలియా వరకు బాధిత రైతులతో కలిసి పాదయాత్ర చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎన్ఎస్‌పీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన రైతు మహా ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. "మేము ధర్నా చేస్తామని అనగానే ప్రభుత్వానికి చలిజ్వరం వచ్చింది. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా మూడు పంటలకు నీళ్లిచ్చాం. రైతుబంధు ఎప్పటికప్పుడు రైతు ఖాతాల్లో జమచేశాం. నిరంతరాయంగా విద్యుత్తు అందించాం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో మాత్రం సాగర్ పరీవాహక ప్రాంతాల్లో సాగునీరు లభ్యం కావడం లేదు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారు. కౌలు రైతులకు రైతు భరోసా లేదు. కేసీఆర్ పాలనలో మిర్యాలగూడ రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణగా నిలిస్తే నేడు సాగు చేసేందుకు నీటి నిల్వలు లేక రైతు మహాధర్నా నిర్వహించాల్సి వస్తోంది. ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ పేరిట 33 హామీలు ఇచ్చారు. కానీ మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి, రైతులకు రుణమాఫీ ద్రోహం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 537 అడుగుల నీళ్లున్నా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు కన్నీటిని తెప్పిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏవేవో మాట్లాడుతున్నారు. జిల్లాలోని వీరిద్దరికీ రైతుల సమస్యలపై ఎలాంటి సోయి లేదు. నాగార్జునసాగర్‌లో 180 టీఎంసీల నీళ్లున్నా ఎడమకాల్వ ఆయకట్టుకు ఎందుకు ఇవ్వడంలేదు. నికర జలాలున్నప్పటికీ వరద జలాలపై ఆధారపడ్డ ఆంధ్రప్రదేశ్‌లోని వెలిగొండ, పోతిరెడ్డి ప్రాజెక్టులకు నీటిని ఏపీ సీఎం చంద్రబాబు తరలించుకుపోతుంటే కళ్లప్పగించి చూస్తున్నారు. సెప్టెంబరు 7 నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం.

# నన్ను తొలగించడం కుట్రే..
## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు
- బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు
- కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా.. నేను పార్టీ మారను
- నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని
- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు
- బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా
- నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి
- బర్తరఫ్‌పై మీడియా సమావేశంలో కొండా సురేఖ
- అధిష్టానానికి పంపిన లేఖ కొండా సురేఖ రిలీజ్



**మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్టానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు.**

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** పార్టీ అధిష్టానానికి తనను తప్పించాలన్న ఆలోచన లేదని.. అయితే తనను తప్పించకపోతే..తాను వెళ్లిపోతానని సీఎం అన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎవరితోనూ సంప్రదించడం లేదని దుయ్యబట్టారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరిగా కమ్యూనికేషన్ చేయడంలో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని కొండా సురేఖ విమర్శించారు. ప్రజలతో, నేతలతో వైఎస్సార్ ఉన్నట్లు రేవంత్‌రెడ్డి లేడన్నారు. తాము వైఎస్ రాజశేఖరరెడ్డిని అభిమానించనంతగా.. రేవంత్‌రెడ్డిని అభిమానించామని చెప్పారు. రేవంత్‌రెడ్డిని నిందించిన వారంతా ఇప్పుడు మంచిగానే ఉన్నారని, కానీ తనను మాత్రమే రేవంత్‌రెడ్డి టార్గెట్ చేసుకున్నారని సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి మరికొందరు కుట్రపన్ని టార్గెట్ చేశారని ఆరోపించారు. అప్పట్లో చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా అలానే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన టీడీపీ నుంచి వచ్చిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆమె సూచించారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. పార్టీ హైకమాండ్‌కు ఇటీవల తాను రాసిన లేఖలను సురేఖ విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. 'తమవైపు ఒక వేలు చూపిస్తే.. నాలుగు వేళ్లు ఆయన వైపే చూపిస్తాయన్న అంశాన్ని రేవంత్ గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఎలాంటి పశ్చాత్తాపం లేదు. అయితే ఎలాంటి తప్పు చేయకపోయినా మంత్రివర్గం నుంచి తప్పించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. ముఖ్యమంత్రిని నేను ఏనాడూ విమర్శించలేదు.. పార్టీని దూషించలేదు. నేను ఎలాంటి తప్పు చేయనప్పుడు బాధపడాల్సిన అవసరం లేదు. పదవుల కోసం నేనెప్పుడూ వెంపర్లాడలేదు. కొణిజేటి రోశయ్య, జైపాల్‌రెడ్డిలు ఇందిరాగాంధీని నిందించిన వారే. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వంటి వ్యక్తులు మాట్లాడితే ఎలాంటి చర్యలు లేవు. నా కూతురు చేసిన వ్యాఖ్యలను ఆయుధంగా చేసుకుని నన్ను శిక్షించడం సరికాదు. ఉరి శిక్షపడిన ఖైదీని కూడా చివరి కోరిక ఏమిటని అడుగుతారు. కానీ అధిష్టానం నా అభిప్రాయాలను తెలుసుకోకుండా సీఎం బ్లాక్‌మెయిల్‌కు లొంగి బర్తరఫ్ నిర్ణయం తీసుకుంది.

### మంత్రులు, ఎమ్మెల్యేలు సంతోషంగా ఉన్నారా?

మంత్రులు, ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి పాలనతో సంతోషంగా ఉన్నారా? మీరు సంతోషంగా లేరని నాకు తెలుసు, మీకు తెలుసు. ఈ రోజు నాకు జరిగింది, రేపు మీకూ జరుగుతుంది. ఇప్పటికైనా బయటికి వచ్చి మాట్లాడండి. ప్రభుత్వంలో ఏం జరుగుతోందో చెప్పండి. మనం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. ప్రభుత్వంలో ఏ పనులు జరగడం లేదు. దీంతో ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకతపై సర్వే చేయించాలని సూచిస్తున్నా. ప్రభుత్వంలో తప్పులు సరిదిద్దుకోకపోతే ఇబ్బందులు వస్తాయి. కార్పొరేషన్ల ఎన్నికలు త్వరలో రానున్నాయి. ఆలోగా మనపై ఉన్న వ్యతిరేకతను అధిగమించాలంటే.. ప్రజల సమస్యలు పరిష్కరించాలి. హామీలను అమలు చేసి చూపించాలి.

### కాంగ్రెస్‌లోనే ఉంటా...

కాంగ్రెస్‌లోనే ఉంటా. ఎమ్మెల్యేగా నా నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తా. మంత్రి పదవి మాకు ఆభరణం మాత్రమే. అది లేనంత మాత్రాన మాకు నష్టం లేదు. రెండు మూడు రోజుల తర్వాత కుటుంబ సభ్యులం మాట్లాడుకుంటాం. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతా. ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. బర్తరఫ్ చేశారన్న సమాచారం ఇప్పుడే తెలిసింది. నా కూతురు ఇంగ్లండ్‌లో ఉంది. ఆమెతో, నా భర్తతోనూ ఇంకా చర్చించలేదు. నా కూతురు గౌరవం కోసమే ఆమె వ్యాఖ్యలపై నేను స్పందించలేదు. నా ఓఎస్‌డీ సుమంత్ ఎలాంటి తప్పు చేయకపోయినా ఆయనను వెంటాడుతున్నారు. సుమంత్ ఎవరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారో ఆ వ్యక్తికి వెంటనే బెయిల్ ఇచ్చి.. 15 రోజుల తరువాత అదే వ్యక్తితో ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేశారు. సుమంత్‌పై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలని హోం శాఖను కోరుతున్నా. పరకాలలో సీఎం అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి టికెట్ ఎలా ప్రకటిస్తారు? 70 ఏళ్ల వృద్ధుడు.. వచ్చే ఎన్నికల నాటికి నడుస్తారో..మంచంపై ఉంటారో తెలియదు. నన్ను తొలగించిన నేపథ్యంలో బ్యాలెన్స్ చేయడానికి ముగ్గురు మహిళలకు పదవులు రావడం అభినందనీయం. వారికి నా శుభాకాంక్షలు. చిన్నారెడ్డిని నా కోసం శిక్షించడం సరికాదు..'అని సురేఖ అన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవికోసం రూ. 50 కోట్లు ఇచ్చారని ఆరోపించిన వారికి సీఎం కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి సన్మానించారు. డీఎస్ కుటుంబంలో ఇద్దరు రెండు వేర్వేరు పార్టీల్లో లేరా? పదేళ్లుగా నా కూతురికి ఎమ్మెల్యే టికెట్ కూడా ఇప్పించలేకపోయాం. అదే మొన్న పార్టీలోకి వచ్చిన కడియం శ్రీహరి తన కూతురుకు ఎంపీ పదవి తెప్పించుకున్నారు. నా భర్తకు కనీసం కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా ఇప్పించుకోలేదని నా కూతురు అన్నది. నా కూతురు చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం. వాటిని ఖండించాల్సిన లేదా సమర్థించాల్సిన అవసరం నాకు లేదు. మేము నిబద్ధతతో రాజకీయాలు సాగిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లలేదు. రాజీనామాలు చేసే ఇతర పార్టీలోకి వెళ్లాం.



# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

- కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి
- బీజేపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# మందుపాతర పేలి గిరిజనుడి మృతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** ములుగు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో పాత మందుపాతర పేలి ఓ గిరిజనుడు ప్రాణాలు కోల్పోయాడు. వెదుల్లచెరువు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు (35) అనే వ్యక్తి ఈ ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, నాగేశ్వరరావు వెదురు బొంగుల సేకరణ కోసం కర్రెగుట్టల్లోకి వెళ్లారు. ఈ క్రమంలో గతంలో మావోయిస్టులు అమర్చినట్లుగా భావిస్తున్న మందుపాతరపై ఆయన కాలు వేయడంతో అది ఒక్కసారిగా పేలింది. ఈ పేలుడు ధాటికి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగగా, మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. గతంలో ఈ ప్రాంతం మావోయిస్టులకు కేంద్రంగా ఉండేదని, వారు అప్పట్లో అమర్చిన మందుపాతరలు ఇంకా భూమిలో ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో కూడా ఇదే ప్రాంతంలో మందుపాతరను నిర్వీర్యం చేస్తుండగా ఓ జవాన్ గాయపడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, అటవీ ప్రాంతంలో అనుమానాస్పద వస్తువులు లేదా వైర్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ప్రస్తుతం కర్రెగుట్టల పరిసరాల్లో మరిన్ని మందుపాతరలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

# ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై
## మోటార్‌స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
## చెన్నై నగరం వేదికగా ఒలింపిక్స్ : సీఎం విజయ్



**చెన్నై,సెప్టెంబర్ 3 :** క్రీడారంగాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. చెన్నై నగరాన్ని ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. శాసనసభ సాక్షిగా గురువారం ఆయన చేసిన భారీ ప్రకటనలు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాభిమానులను, యువతను ఉత్సాహపరిచాయి. రాజధాని చెన్నైలో అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన "తమిళనాడు ఒలింపిక్ సిటీ"తో పాటు, మోటార్ స్పోర్ట్స్ ప్రేమికుల కోసం ప్రత్యేకంగా ఒక "మోటార్‌స్పోర్ట్స్ సిటీ"ని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ ఒలింపిక్ సిటీలో క్రీడాకారులకు అవసరమైన అత్యంత ఆధునిక శిక్షణా కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. హై-పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సెంటర్లు, స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్లను ఇక్కడ నెలకొల్పుతారు. అంతేకాకుండా, దేశ విదేశాల నుంచి వచ్చే అథ్లెట్లు, కోచ్‌ల కోసం పక్కా వసతి సదుపాయాలు కల్పిస్తారు. మన క్రీడాకారులు ఒలింపిక్స్‌తో పాటు అంతర్జాతీయ వేదికలపై పసిడి పతకాలతో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. కార్ల రేసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం విజయ్, ఫార్ములా-1 నుంచి ఫార్ములా-4 వరకు అన్ని రకాల రేసులను నిర్వహించేందుకు వీలుగా.. ప్రత్యేకంగా ఒక మోటార్‌స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తామని ప్రకటించారు. స్థానిక యువతలోని డ్రైవింగ్, రేసింగ్ ప్రతిభను వెలికితీసి, వారికి అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా ఎదిగేందుకు శిక్షణ ఇస్తామన్నారు. మోటార్ రేసింగ్ ట్రాక్‌ల ఏర్పాటు వల్ల కేవలం క్రీడలే కాకుండా పర్యాటక రంగం, ప్రత్యేక వాహనాల తయారీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పరుగులు తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ కూడా దేశంలోకి మోటార్‌స్పోర్ట్స్‌ను, ముఖ్యంగా ఫార్ములా-1 ప్రదర్శనలను తిరిగి తీసుకురావడానికి కసరత్తు ప్రారంభించింది. 2028 నాటికి భారత్‌లో ఎఫ్-1 రేసింగ్‌ను మళ్లీ పునరుద్ధరించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది.



# బీసీ మహిళ కాబట్టే వేటు వేశారు
## సురేఖ బర్తరఫ్ పై శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** తెలంగాణ కేబినెట్ నుంచి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలనే అంశంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలిగించాలనుకోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన 'బీఆర్ఎస్ రైతు గర్జన' సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు నిత్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బహిరంగంగానే మాట్లాడుతున్నారని, కానీ కేవలం ఓ బీసీ మహిళా నాయకురాలిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ వైఖరికి అద్దంపడుతోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సొంత పార్టీ మంత్రుల్లో కొందరికి ఒక న్యాయం, కొండా సురేఖకు మరొక న్యాయమా? అని నిలదీశారు. ప్రస్తుత కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అవినీతి, కమీషన్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం, సురేఖ విషయంలో మాత్రం ఇంత కఠినంగా వ్యవహరించడం వెనుక బీసీ వ్యతిరేక ఆలోచనా ధోరణి ఉందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను అనేక రకాలుగా మోసం చేస్తూ వస్తోందని, పదవుల తొలగింపులోనూ బడుగు, బలహీన వర్గాల నేతలనే బలిపశువులను చేస్తున్నారని విమర్శించారు. కొండా సురేఖ ఉద్వాసన కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమైనప్పటికీ, ఒక బలమైన బీసీ నాయకురాలికి జరిగిన ఈ అన్యాయాన్ని ప్రజలు, బీసీ వర్గాలు గమనిస్తున్నాయని అన్నారు.

# పరకాల నుంచి సిఎం పోటీ చేయాలి

- రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నా
- నా తల్లికి అన్యాయం జరిగింది
- బర్తరఫ్ నన్ను తీవ్రంగా బాధించింది
- మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు
- సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన ఓ షెల్ కంపెనీకి తక్కువ ధరకు విలువైన భూములను కేటాయించారని సుస్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. దీనికి తోడు, టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయం ఉందంటూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారాన్ని మరింత పెంచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

# గంజాయి డాన్ నీతూబాయికి ఈడీ షాక్
## 8చోట్ల ఆస్తులపై ఆకస్మిక దాడులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ గంజాయి డాన్ నీతూ బాయ్ కి ఈడీ షాక్ ఇచ్చింది. గంజాయి వ్యాపారంతో పేరుగాంచిన నీతూబాయికి సంబంధించిన ఇళ్లు, ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తక్కువ కాలంలో గంజాయి దందాతో కోట్లు సంపాదించిందని, ఆ డబ్బును హవాలా మార్గాల ద్వారా తరలించింది అని ఆమె ఆస్తులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు చేశారు. నీతూ బాయ్ కి సంబంధించిన ఆస్తులపై హైదరాబాద్ లోని ఎనిమిది ప్రాంతాల్లో ఈడీ తనిఖీల కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ ఈ చర్యలు చేపట్టింది. నీతూబాయి గంజాయి అమ్మకాల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అధికారులు గుర్తించారు. ఆ డబ్బును హవాలా మార్గాల ద్వారా తరలించి, వివిధ ఆస్తులు, లావాదేవీల రూపంలో మార్చినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. అందుకే ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించి సోదాలు చేస్తున్నారు. సోదాల్లో కీలక పత్రాలు, నగదు లావాదేవీల రికార్డులు, ఆస్తులకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కార్యకలాపాలు పూర్తయిన తర్వాతే ఈడీ అధికారులు పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. గంజాయి వ్యాపారం నుంచి వచ్చిన అక్రమ ఆదాయాన్ని రికవరీ చేసే అంశంపైన దృష్టి సారించి ఈ చర్యలు జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో జరుగుతున్న ఈ సోదాలు నీతూబాయి నెట్‌వర్క్‌ను పట్టుకునేందుకు దోహదం చేస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే గంజాయి కేసులో పట్టుబడి జైలు పాలు అయినప్పటికీ, మళ్లీ గంజాయి దందా కొనసాగిస్తూ పోలీసులకు, ఈగల్ టీమ్ కు పెను సవాల్ విసిరారు గంజాయి డాన్ నీతూబాయ్. హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని నానక్ రాం గూడా లోధా బస్తీలో ఉన్న ఆమె ఇంటి ముందు రోడ్డు ఆక్రమించి నిర్మించిన కిరాణా దుకాణాన్ని, రేకుల షెడ్డు ను ఇటీవల మున్సిపల్ అధికారులు కూల్చి వేశారు. ఈ కిరాణ దుకాణం కేంద్రంగా చేసుకొని ఐటి ఉద్యోగులకు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు నీతూ బాయ్ పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రోడ్డు ఆక్రమణల కింద ఈ నిర్మాణాలను ఇటీవల కూల్చివేశారు. ప్రస్తుతం ఆమె ఆస్తుల పైన ఈడి అధికారులు దాడులు చేస్తున్నారు.

# కాలనీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.





**కార్పొరేటర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్. ఘనంగా వెల్ఫేర్ సొసైటీ ప్రమాణ స్వీకారం.**





**నిజామాబాద్:**

కాలనీ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అని నాల్గవ దివ్ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ఈస్ట్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ ప్రమోద్ మాట్లాడుతూ, కాలనీ వాసులు కలిసికట్టుగా ఉండి, సంప్రదాయ బద్ధంగా పండుగలు జరుపుకోవడం, కాలనీ అభివృద్ధికి మాతో కలిసి రావడం అభినందనీయం అన్నారు.

**నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.**

ఈస్ట్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా డి. వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా టి. సునీల్ కుమార్, ముజ్జ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా రేగుంట గణేష్, కోశాధికారి: శ్రీ సి. హెచ్. రాజయ్య, గౌరవ అధ్యక్షులుగా డి. శ్రీహరి గౌడ్, ప్రధాన సలహాదారు లుగా



ఎమ్. ఎన్. రెడ్డి, సలహాదారులుగా పి.డి. శ్రీనివాస్, న్యాయ సలహాదారులు రేబల్లి గోవిందరావు, సంయుక్త కార్యదర్శిగా నారాయణ శెట్టి, సంయుక్త కార్యదర్శిగా ముజ్జ సురేష్, సంయుక్త కార్యదర్శిగా కొండ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కొండ ధర్మరాజు, నిర్వహణ కార్యదర్శిగా మంచికంటి శ్రీనివాస రావు, నిర్వహణ కార్యదర్శి విజయ్ కుమార్ జాదవ్, ప్రచార కార్యదర్శి: ఇంగు శ్రీనివాస్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

# ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో.. "ప్రత్యేక ఓటరు నమోదు".

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 3**



: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఎంపీ అరవింద్‌కు అరుదైన అవకాశం.

- ఫారిన్ కాంట్రిబ్యూషన్ అమెండ్మెంట్ బిల్ జాయింట్ కమిటీ సభ్యుడుగా నియామకం.



**వేగుచుక్క న్యూస్,న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:**

ఫారిన్ కాంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) అమెండ్మెంట్ బిల్, 2026పై ఏర్పాటు చేసిన జాయింట్ కమిటీలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి సభ్యుడిగా నియమితులయ్యారు.

ఈ మేరకు గురువారం లోక్‌సభ విడుదల చేసిన అధికారిక బులెటిన్‌లో జాయింట్ కమిటీ సభ్యుల జాబితాలో అర్వింద్ ధర్మపురి పేరు నమోదైంది. ఈ కమిటీలో లోక్‌సభ, రాజ్యసభకు చెందిన మొత్తం 31 మంది సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యతను నిర్వర్తించే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కృతజ్ఞతలు తెలిపారు.దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత, పారదర్శకత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని బిల్లుపై జాయింట్ కమిటీలో సమగ్రంగా చర్చించి, తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అర్వింద్ ధర్మపురి తెలిపారు. నిజామాబాద్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్లమెంటులో ప్రజా సమస్యలతో పాటు దేశ ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశంపై మరింత బాధ్యతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# కేరళం రాష్ట్ర సంస్కృతికి ప్రతీక ఓనం.







**తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్.**
**తిరుమల నర్సింగ్ కళాశాలలో ఘనంగా ఓనం పండుగ వేడుకలు.**
**పాల్గొన్న కళాశాల చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతి.**





**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

పది రోజుల పాటు ప్రజలంతా ఘనంగా జరుపుకునే ఓనం పండుగ కేరళం రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా, డిచ్‌పల్లి మండలంలోని తిరుమల నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన ఓనం పండుగ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పురాణాల ప్రకారం దానశీలి అయిన మహాబలి చక్రవర్తి పాలనలో కేరళ ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవారు, అయితే దేవతల కోరిక మేరకు శ్రీమహావిష్ణువు వామనావతారం ఎత్తి బలి చక్రవర్తిని పాతాళానికి అణచివేస్తారు. ఆ సమయంలో బలి చక్రవర్తి కోరిక మేరకు, తాను సంవత్సరానికి ఒకసారి తన ప్రజలను చూసేందుకు భూమిపైకి వచ్చేలా విష్ణుమూర్తి వరం ఇస్తాడు. ఆ విధంగా బలి చక్రవర్తి తమను చూడటానికి వస్తాడనే నమ్మకంతో కేరళ ప్రజలు ప్రతీ ఏటా ఈ ఓనం పండుగను ఘనంగా జరుపుకుంటారని కళాశాల చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న కేరళం విద్యార్థుల కోసం గత పదేళ్లుగా ప్రతిఏటా ఓనం పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**

విద్యార్థినులు రంగురంగుల పువ్వులతో వేసిన అందమైన రంగవల్లి ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. సాంప్రదాయ డోలు వాయిద్యాలు, విద్యార్థినుల నృత్యాలు అలరించాయి. తాహెర్ బిన్ హందాన్ తోపాటు కళాశాల చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. విద్యార్థులు ప్రదర్శించిన వామనుడు.. బలి చక్రవర్తి కథారూపకం ఆకట్టుకుంది.

అనంతరం అరటి ఆకులో 20కి పైగా రకాల సంప్రదాయ వంటకాలతో కూడిన రుచికరమైన 'ఓనం సాద్య' విందును విద్యార్థులు, అతిథులు, అధ్యాకులు, సిబ్బంది ఆరగించారు. ఈ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు కాటిపల్లి నగేష్‌రెడ్డి, తిరుమల నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ, డాక్టర్ వినీల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 8న రెడ్ల నిరసన దీక్ష.

**విజయవంతం చేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



రెడ్డి కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధి తో పాటు వెంటనే పాలకవర్గం ఏర్పాటు చేయాలని వేలాదిమందితో ఈ నెల 8న ఇందిరాపార్క్, హైదరాబాద్ లో జరుగబోయే " రెడ్ల నిరసన దీక్ష " పెద్ద ఎత్తున తరలిరావాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను గురువారం నగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, మాటిచ్చి మరచి పోయిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికే దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు. తమ సామాజిక వర్గంలోని పేద రెడ్లకు న్యాయం జరగాలన్నారు. రెడ్డి సామాజిక వర్గం నుండి కాకుండా, బీసీ, ఎస్సి సామాజిక వర్గ చెందిన వారు ముఖ్యమంత్రిగా రావాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాం అని అన్నారు. ఈ మార్పు వల్ల తమ పేద రెడ్లకు కావచ్చు, అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అన్నారు.రెడ్డి కార్పొరేషన్ తో పాటు రైతు భీమా పథకం కొనసాగించాలన్నారు.

ఈ డబ్ల్యూఎస్ పదిశాతం రిజర్వేషన్ ను అన్ని ప్రభుత్వ విభాగాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మన పిల్లల భవిష్యత్ కోసమే చేస్తున్న దీక్ష కు జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం నుండి ఒకరు రావాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదరీ సంజీవరెడ్డి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సుదర్శనరెడ్డి,రమేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

- ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు
- ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం
- ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక!
- మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3 :** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూ హం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు

- బీనామీల పేర్లుతో 20కి పైగా చర, స్థిరాస్తులు
- పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు
- పక్కా ఆధారాలు సేకరిస్తున్న అధికారులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. అక్రమ ఆస్తులను కూడబెట్టిన కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెల 6న డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో కీలకమైన ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లుతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఆస్తుల కొనుగోలు తీరు, భారీ నగదు లావాదేవీలు, ఆ నిధుల మూలాలపై పక్కా ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ బినామీ ప్రొహిబిషన్ యూనిట్ కూడా భీమ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది. ఈడీ దర్యాప్తు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీలకు కూడా ఈడీ అధికారులు విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం భీంరెడ్డి నివాసముంటున్న విల్లాను 2024లో రూ.4.5 కోట్ల రిజిస్ట్రేషన్ వాల్యూతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేదని కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో ఏసీబీ గుర్తించింది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్?మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించినట్లు ఏసీబీ గతంలో తెలిపింది. 2023లో పటాన్‌చెరు డీఎస్పీగా పని చేస్తున్న సమయంలో ముత్తంగిలో రెండు ఇళ్లు కొనుగోలు చేసి బినామీ ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లుగా తేలింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కారు సురేశ్? అనే బినామీ పేరుతో కొనుగోలు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. 2007లో గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని 244 గజాల ప్లాటును తన తండ్రి పేరుతో కొనుగోలు చేయించి, 2010లో గిఫ్ట్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి తన పేరుకు మార్చుకున్నాడు. 2012లో ఓ ఇంటిని రూ.45 లక్షలకు కొని అదే స్థలంలో జీ-ప్లస్ 12తో పాటు పెంట్ హౌస్ నిర్మించి తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు ఇప్పటికీ భీంరెడ్డి పేరుతోనే చెల్లిస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది.

# కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది.